శుక్రవారం 14-02- 2025

# నేటి దిశ

సమకాలిన.. సామాజిక చైతన్యం కోసం..

సంపుటి : 02 పేజీలు : 4
సంచిక : 142 వెల: 4

FOLLOW: NEETIDISHA



## సినిమా థియేటర్లలోకి పిల్లల ప్రవేశం

### సింగిల్ బెంచ్ తీర్పుపై హైకోర్టులో సవాల్

**హైదరాబాద్,నేటిదిశ:** సినిమా థియేటర్లలోకి పిల్లల ప్రవేశంపై తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ మల్టీప్లెక్స్ యాజమాన్యాల సంఘం పిటిషన్ దాఖలు చేసింది. పదహారేళ్లలోపు పిల్లల్ని రాత్రి 11గంటల నుంచి ఉదయం 11 గంటల్లోపు థియేటర్లలోకి అనుమతించవద్దని ఇటీవల హైకోర్టు ఆదేశించింది. దీనిపై అన్ని వర్గాలతో చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ మల్టీప్లెక్స్ యాజమాన్యాల సంఘం అప్పీలు దాఖలు చేసింది. ఈ నిర్ణయం వల్ల మల్టీప్లెక్స్ థియేటర్ల యాజమాన్యం తీవ్రంగా నష్టపోతుందని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. సింగిల్ బెంచ్ వద్ద పిటిషన్ పెండింగ్‌లో ఉండగా.. అప్పీలుపై జోక్యం చేసుకోలేమని సీజే ధర్మాసనం స్పష్టం చేసింది. సింగిల్ బెంచ్ వద్ద ఉన్న పెండింగ్ పిటిషన్‌లో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయాలని సూచించింది. దీనికి పిటిషనర్లు అంగీకరించడంతో అప్పీల్ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు.

# అమెరికా చేరుకున్న ప్రధాని మోడీ

- రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా తదితరుల స్వాగతం
- ద్వైపాక్షిక సంబంధాలపై ట్రంప్‌తో చర్చలు
- ఎలన్‌మస్క్‌తోనూ చర్చించే ఛాన్స్
- చారిత్రక బ్లెయిర్ హౌజ్‌లో మోడీకి బస

**వాషింగ్టన్,నేటిదిశ:** అమెరికాలో రెండు రోజుల పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వాషింగ్టన్‌కు చేరుకున్నారు. అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, ఇతర అధికారులు ప్రధాని మోదీని విమానాశ్రయంలో స్వాగతించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన కోసం గురువారం అమెరికాకు చేరుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానం మేరకు ఆయన అమెరికా పర్యటన చేపట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి, భారతదేశం-యుఎస్ఎ సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక మిగతా 2లో..




## మిగులు రాష్ట్రాన్ని అప్పలకుప్పగా చేశారు

తెలంగాణ అప్పులపై రాజ్యసభలో నిర్మల ప్రస్తావన

తెలంగాణకు చేసిన అభివృద్ధిపై ఏకరువు పెట్టిన మంత్రి



2



2

## పదో తరగతి పరీక్షల్లో కీలకమార్పు

విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యాశాఖ సూచన

మార్చి 6 నుంచి మార్చి 15వ తేదీ ప్రీఫైనల్...

మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పబ్లిక్ పరీక్షలు




# సాంకేతికరంగంలో సత్తాచాటాలి

మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించడం గర్వంగా ఉంది

యువత సాంకేతికరంగంలో తమ సత్తాను చాటాలని, అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణంగా ఉందని తెలిపారు.

### మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని అవకాశాలు : సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,నేటిదిశ:** హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి అని చెప్పారు. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందని అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ విస్తరణలో భాగంగా నూతన భవనాన్ని గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మిగతా 2లో..

## హైదరాబాద్‌లో గూగుల్ ఎఐ సెంటర్ ఏర్పాటు

సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఎంవోయూ

2

## పార్లమెంట్ ముందుకు కొత్త ఐటి చట్టం

నిరసనల మధ్యే ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్

విపక్షాల వాకౌట్...లోక్‌సభ మార్చి 10కి వాయిదా

2

## బిసి జాబితాలో ముస్లింలను చేరిస్తే ఊరుకోం

మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకం

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్

## బిసి రిజర్వేషన్లపై చేతులు దులుపుకుంటే కుదరదు

అసెంబ్లీలో అందుకు అనుగుణంగా బిల్లులు పెట్టాలి

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్



2

## తీర్పులకు..భేటీలకు సంబంధం ఉండదు

వ్యవస్థల ఆధారంగానే పనితీరు ఉంటుంది

తీర్పుల్లో రాజకీయ జోక్యాలపై మాజీ సిజెఐ ఖండన



2

## బిఆర్ఎస్ పాలనలో యువతను మత్తులో ముంచారు

క్యాసినో జూదానికి కేంద్రంగా చేశారు

కెటిఆర్, సంతోష్ కనుసన్నల్లో ఫామ్‌హౌజ్ దందాలు

టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపణలు

2

## కులగణనపై అసెంబ్లీ తీర్మానం చేస్తుందని అనుకున్నాం

తూతూ మంత్రంగా చర్చించి పక్కన పడేశారు

మాజీ స్పీకర్ మధుసూధనాచారి విమర్శలు

2

## 19న బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

కెసిఆర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు

ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించే అవకాశం



2లో

విలేకరులు కావలెను..

నేటి దిశ
సమకాలిన..సామాజిక చైతన్యం కోసం..
https://www.neetidisha.in/

CONTACT NUMBER
9948658529
8985599909

JOIN US!

తెలంగాణ రాష్ట్రంలో..
నేటి దిశ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాపర్లు,నియోజకర్గ ఇన్‌చార్జ్‌లు, మండల విలేకరులు,వెంటనే కావలెను.
ఆసక్తి అనుభవం గల వారు సంప్రదించగలరు.



# తీర్పులకు..భేటీలకు సంబంధం ఉండదు

**న్యూఢిల్లీ,నేటిదిశ:** సుప్రీంకోర్టు తీర్పుల విషయంలో రాజకీయ జోక్యం ఉంటుందన్న ఆరోపణలను మాజీ సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ తీవ్రంగా ఖండించారు. చట్ట ప్రకారమే రాజకీయ పార్టీల నేతలకు, కార్యకర్తలకు బెయిల్ ఇచ్చామని, గతేడాది 21,300 బెయిల్ పిటిషన్లు కొట్టేశామని గుర్తుచేశారు. మెజార్టీ వ్యక్తులకు అనుకూలంగా తీర్పులు ఉంటున్నాయన్న ఆరోపణలను ఆయన ఖండించారు. గణపతి పూజ సందర్భంగా తమ ఇంటికి ప్రధాని మోదీ రావడంపై మాజీ సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ మరోసారి స్పందించారు. భారత న్యాయ వ్యవస్థపై ప్రజలకు అచంచలమైన విశ్వాసం ఉందని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ స్పష్టం చేశారు. బీబీసీ నిర్వహించే హార్డ్ టాక్ కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధి స్టీఫెన్ సకూర్ అడిగిన పలు ప్రశ్నలకు జస్టిస్ డీవై చంద్రచూడ్ తనదైన శైలిలో సమాధానమిచ్చారు. అందులో ఆర్టికల్ 370 రద్దు నుంచి ఆయన ఇంట గణేష్ చతుర్థి వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొనడం వరకు అడిగిన అన్ని ప్రశ్నలకు జస్టిస్ చంద్రచూడ్ చాలా హుందాగా సమాధానమిచ్చారు. ఎప్పుడైనా మీకు బాగా సన్నిహితమా అని ఓ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు ఆయన స్పష్టమైన సమాధానం ఇచ్చారు. తమ వ్యవస్థ పరిణితితో వ్యవహరిస్తుందని బదులిచ్చారు. రాజ్యాంగపరం గా ఉన్నత పదవుల్లో ఉన్న ఇద్దరు వ్యక్తుల మధ్య మర్యాదపూర్వక భేటీని అతిగా చూడొద్దని సలహా ఇచ్చారు.. కేసుల తీర్పునకు ఇలాంటి మర్యాదలకు మధ్య సంబంధం లేదని అర్థం చేసుకొనే పరిణతి మా వ్యవస్థలో ఉందని మాజీ సీజేఐ వెల్లడించారు. ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేసిన విషయాన్ని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా వచ్చిన తీర్పులను ఆయన ప్రస్తావించారు. ఆర్టికల్ 370 రద్దుకు అనుకూలంగా తీర్పు ఇవ్వడాన్ని సమర్థించు కున్నారు. రాజ్యాంగం అసలు ఉద్దేశానికి అనుగుణంగా ఆ తీర్పు ఉందన్నారు. ఈసందర్భంగా కశ్మీర్ ఎన్నికల అంశాన్ని ఉదహరించారు. 'జమ్మూకశ్మీర్‌కు సెప్టెంబరు 30, 2024లోగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు డెడ్‌లైన్ విధించింది. ఇప్పుడు అక్కడ ప్రజాస్వామ్య యుతంగా ఎన్నుకొన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అధికార మార్పిడి కూడా శాంతియుతంగా జరిగిందని అంటూ సమాధానమిచ్చారు. ఇదిలాఉంటే, జస్టిస్ డీవై చంద్రచూడ్ సీజేఐగా ఉన్న సమయంలో ఆయన నివాసంలో నిర్వహించిన గణపతి పూజలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న విషయం తెలిసిందే. మహారాష్ట్ర సంప్రదాయ టోపీ ధరించి పూజలో పాల్గొన్న ఫొటోలను ప్రధాని సామాజిక మాధ్యమ ఖాతాలో అప్పట్లో పోస్ట్ చేయడంపై విపక్షాలు విమర్శలు గుప్పించాయి. దీనిపై గతంలో జస్టిస్ డీవై చంద్రచూడ్ మాట్లాడారు. ప్రధానమంత్రి రావడంలో తప్పులేదన్నారు ఆయన.. అది బహిరంగ భేటీయేనని, వ్యక్తిగత సమావేశం కాదన్నారు. అధికార విభజన అంటే న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థలు సమావేశం కావద్దని, చర్చించవద్దని అర్థం కాదన్నారు. భారత న్యాయవ్యవస్థ.. ఉన్నత వర్గాల, హిందూ అగ్రవర్ణ పురుషుల ఆధిపత్యంలో ఉందా.. అని స్టీఫెన్ సకూర్ ప్రశ్నకు జస్టిస్ చంద్రచూడ్ విభేదించలేదు. దేశ న్యాయ వ్యవస్థకు మూలాధారమైన జిల్లా న్యాయ వ్యవస్థను ఓ సారి పరిశీలిస్తే.. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో చేరే వారిలో 50 శాతానికి పైగా మహిళలు ఉన్నారన్నారు. అంతేకాదు.. దేశంలో 60 నుంచి 70 శాతం మేర.. మహిళలు చేరుతున్నారని ఆయన వివరించారు. దేశంలో మహిళలకు సైతం న్యాయ విద్య చేరువైందని చెప్పారు. జిల్లా స్థాయి న్యాయ వ్యవస్థలో మహిళ సంఖ్య పెరుగుతోందన్నారు. అలాగే మహిళలు సైతంపైకి ఎదుగుతున్నారని తెలిపారు. అదీకాక తన తండ్రి వైవీ చంద్రచూడ్.. తాను భారత ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నంత కాలం న్యాయస్థానంలో అడుగు పెట్ట వద్దని తనతో చెప్పే వారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. అందుకే తాను హార్వర్డ్ లా స్కూల్‌లో మూడు సంవత్సరాలు చదువుకొన్నానని తెలిపారు. అలా తన తండ్రి పదవీ విరమణ చేసిన అనంతరం తొలిసారిగా తాను కోర్టులో ప్రవేశించానని వివరించారు. దేశ న్యాయ వ్యవస్థను ఓ సారి పరిశీలిస్తే.. చాలా మంది న్యాయవాదులు, న్యాయమూర్తులు.. ఈ వృత్తిలోని తొలితరం ప్రవేశించిన వారేనన్నారు. ప్రధాని మోదీ ప్రభుత్వ హయాంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌గా మీరెవరైనా రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కోవాలని వచ్చిందా? అంటూ అధికార బీజేపీ తన సొంత రక్షణ కోసం కోర్టుపై మొగ్గు చూపిందంటూ న్యూయార్క్ టైమ్స్ సంపాదకీయాన్ని బీబీసీ ప్రతినిధి సకూర్ ప్రశ్నించగా.. డీవై చంద్రచూడ్ సమాధానం మిస్టా.. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో.. భారతలో ఏకపక్షంగా ఉంటాయనే అపోహను తొలగించాయని చెప్పారు. ఆ క్రమంలో దేశంలోని రాష్ట్రాలను పరిశీలిస్తే.. చాలా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు ఉన్నాయన్నారు. అవి ఈ ఎన్నికల్లో ప్రభావం చూపాయి.

## మిగులు రాష్ట్రాన్ని అప్పలకుప్పగా చేశారు

**న్యూఢిల్లీ,నేటిదిశ:** ఎపి విబజన సమయంలో మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు అప్పుల కుప్పగా మారిందని రాజ్యసభలో బడ్జెట్ పై చర్చ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రస్తావించారు. ఏపీ విభజన సమయంలో తెలంగాణ మిగులు రాష్ట్రంగా ఉందన్నారు. కానీ ఇప్పుడు అది అప్పుల కుప్పగా తయారైందని తెలిపారు. 'నేను ఏ పార్టీని తప్పు పట్టడం లేదు. ఇందిరాగాంధీ గెలిచిన మెదక్ నియోజకవర్గంలో తొలుత రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసింది మోడీ ప్రభుత్వమేనని అన్నారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని పునరుద్ధరించింది నరేంద్ర మోడీ ప్రభుత్వమే. ఎరువుల ఉత్పత్తిలో రికార్డు స్థాయిలో 12.7 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యాన్ని పెంచాం అని అన్నారు. నిజామాబాదులో పసుపు బోర్డు ఏర్పాటు చేసిన ఘనత నరేంద్ర మోడీదే. అత్యద్భుతమైన పసుపు పండే ప్రాంతం నిజామాబాద్. తెలంగాణకు చేయూత అందించేందుకు కేంద్ర ప్రభుత్వం జహీరాబాద్లో పారిశ్రామిక కారిడార్ను ఏర్పాటు చేసినందుకు కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని ఆమె వెల్లడించారు. వరంగల్లో పీఎం మిత్ర కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కును ఏర్పాటు చేశామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి గుర్తు చేశారు. 'సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశాం. బీబీనగర్ లో ఎయిమ్స్ ఏర్పాటు చేశాం. 2605 కిలోమీటర్ల జాతీయ రహదారులను వేశాం. భారత్ మాల కింద నాలుగు గ్రీన్ కారిడార్లు ఏర్పాటు చేశాం.

## కులగణనపై అసెంబ్లీ తీర్మానం చేస్తుందని అనుకున్నాం

**వరంగల్,నేటిదిశ:** కులగణనపై అసెంబ్లీలో తీర్మానం చేసి చట్టం తెస్తారని అనుకున్నామని.. తూతూ మంత్రంగా ప్రకటన చేసి చేతులు దులుపుకున్నారని శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనా చారి అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు అడ్డుకట్ట వేయాలని ఆయన పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి కాస్కో అంటూ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. కేసీఆర్ మౌనం.. దాని పర్యావసానం గురించి వైఎస్సార్, చంద్రబాబుకు తెలుసునని.. రాబోయే రోజుల్లో కేసీఆర్ ధాటికి రేవంత్‌రెడ్డి వణికిపోవడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ పార్టీ కడియం శ్రీహరికి ప్రాధాన్యత ఇచ్చి డిప్యూటీ సీఎం పదవి ఇస్తే.. పార్టీకి మోసం చేశాడని మండిపడ్డారు. దమ్ము, ఆత్మ విశ్వాసం ఉంటే ఆయన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మళ్లీ పూర్తిస్థాయిలో కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేత దాస్యం వినయ్ భాస్కర్ మాట్రలాడుతూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాల్సిందేనన్నారు. తూ తూ మంత్రంగా కుల గణనను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని.. విమర్శించారు. బీఆర్ఎస్ ఒత్తికి దిగివచ్చిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చిందని.. రీ సర్వే ఘనత బీఆర్ఎస్‌దేనన్నారు. గుడిసె వాసులకు పార్టీ అండగా ఉంటుందన్నారు.

## మార్చ్ 2న డేసిబుల్ డాష్ 2025 - రన్ ఫర్ హియరింగ్

### 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు

**హైదరాబాద్:** వినికిడి సమస్యలపై అవగాహన కల్పించేందుకు మార్చ్ 2వ తేదిన గచ్చిబౌలిలో డేసిబుల్ డాష్ 2025-రన్ ఫర్ హియరింగ్ రన్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఈఎన్‌టీ సర్జన్, ఫౌండేషన్ చైర్మన్ డా. ప్రకాష్, ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. అశ్విని అమరేశ్వర్ తోపాటు రంగారెడ్డి జిల్లా జడ్జి అమిత రాణి, కీర్తి కొలంబస్ కాఫీ అధినేత డాక్టర్. సోనాలి చతుర్వేది MBBS, ఇంటెలిజెన్స్ ఐజి శిరీష, డా. ప్రేమ్ నాత్ బల్లా అడ్వైసర్ తెలంగాణ ఆడియాలజిస్ట్ అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజిస్ట్స్ అసోసియేషన్, డా. ఆరిఫ్ షేక్ ట్రెజరర్, TASLPA, కలిసి పంజాగుట్ట లోని కొలంబస్ కాఫీ - ధ కోజీ ఈటరి నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా. శ్రీ ప్రకాష్ మాట్లాడుతూ 2k, 5k, 10k , వర్చువల్ రన్ తో పాటు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలను మైక్రోకేర్ ఈఎన్టి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ జూబ్లీహిల్స్, కేపీహెచ్‌బీ బ్రాంచ్ నందు మార్చ్ 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. వినికిడి లోపాలతో బాధపడుతున్న వారు తమ ఫౌండేషన్ వెబ్సైట్లో పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ కోసం వెబ్‌సైట్ https://decibelldash.com/and 9122233354, 9122233374 సంప్రదించాలని తెలిపారు.




# బిసి జాబితాలో ముస్లింలను చేరిస్తే ఊరుకోం

**హైదరాబాద్,నేటిదిశ:** మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. బిసి జాబితాలో ముస్లింలను చేరిస్తే ఆమోదించే ప్రసక్తే లేదని అన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రంపై నెట్టాలనుకోవడం మూర్ఖత్వమని విమర్శించారు. బిసి రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ కు లేదనేది తేట తెల్లమైందన్నారు. బిసిల్లో ముస్లింలను చేర్చడం వల్ల బిసిలకు రిజర్వేషన్లు తగ్గుతాయని చెప్పారు. బిసిలకు కాంగ్రెస్ మరింత అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే బిసి జాబితా నుంచి ముస్లింలను తొలగించాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే ధైర్యం కాంగ్రెస్ కు లేదని దుయ్యబట్టారు. ఎన్నికలు నిర్వహించకపోతే ఆర్థిక సంఘం నిధులు రావని, నిధులు రావని తెలిసినా స్థానిక సంస్థల ఎన్నికలను ఎందుకు జాప్యం చేస్తున్నారని బండి సంజయ్ ప్రశ్నించారు. బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ? 'బీసీ జాబితాలో ముస్లింలను చేరిస్తే ఆమోదించే ప్రసక్తే లేదు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం. ఈ విషయం తెలిసి కూడా కేంద్రంపై నెట్టాలనుకోవడం మూర్ఖత్వం. బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదని తేటతెల్లమైంది. బీసీల్లో ముస్లింలను చేర్చడంవల్ల బీసీలకు దక్కాల్సిన రిజర్వేషన్లు దక్కకుండా పోతాయి. కాంగ్రెస్ పార్టీ బీసీలకు మరింత అన్యాయం చేస్తోంది. ముస్లింలను బీసీల్లో కలిపితే హిందూ సమాజమంతా తిరగబడటం ఖాయం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పడం తథ్యం. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే బీసీ జాబితాలో నుండి ముస్లింలను తొలగించాల్సిందే. ఎన్నికల హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిందే' అని అన్నారు. 'ఇచ్చిన మాట తప్పుతూ బీసీలను నిండా ముంచుతున్న పార్టీ కాంగ్రెస్. బీసీలంతా కాంగ్రెస్ మోసాలను గుర్తించాలని కోరుతున్నా. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే దమ్ము కాంగ్రెస్‌కు లేదు. మార్చిలోపు స్థానిక ఎన్నికలు నిర్వహించకపోతే తెలంగాణకు నష్టమని తెలీదా?. 15వ గ్రాంట్స్ కమిషన్ నిధులు ఆగిపోతాయని తెలిసి కూడా జాప్యం చేస్తారా?. ఇప్పటికే రెండు దఫాలుగా నిధులు రాలేదు. 73, 74వ రాజ్యాంగ సవరణలను ఉల్లంఘిస్తున్నారు. స్థానిక సంస్థలకు ఐదేళ్లకోసారి తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలని రాజ్యాంగం చెబుతోంది. మీరు ఆమోదించిన రాజ్యాంగాన్ని మీరే అవమానిస్తారా. రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని తిరగడం కాదు.. రాజ్యాంగాన్ని అమలయ్యేలా చూడాలి. సర్పంచ్ లేకుంటే గ్రామ సభలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జరిగేదెలా?. గ్రామాల్లో పూర్తిగా అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నా పట్టించుకోరా?. ఓడిపోతామనే భయానికే స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదని బండి సంజయ్ పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో యువతను మత్తులో ముంచారు

**హైదరాబాద్,నేటిదిశ:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫాంహౌజ్ కోళ్ళపందాల ఘటన దుమారం రేగుతోంది. బీఆర్ఎస్ హయాంలో కేటీఆర్, సంతోష్ కనుసన్న ల్లోనే పోచంపల్లి ఫాంహౌజ్ దందా నడిచిందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో యువతను మత్తు లో ముంచారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని క్యాసినో హబ్ గా కేటీఆర్ మార్చారని విమర్శించారు. బీఆర్ ఎస్ హయాంలో రాష్ట్రంలో రాక్షసపాలన సాగింది. కేటీఆర్ డ్రగ్స్ తో తెలంగాణను నాశనం చేశారు.. బినామిలకు క్యాసినో, కోళ్ల పందాలు అప్పగించారని అన్నారు. కేటీఆర్, సంతోష్ కుమార్ లకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి భాగస్వాములుగా ఉన్నారని చెప్పారు. బీఆర్ ఎస్ హయాంలో సన్ బర్న్ పార్టీలో పేరుతో హైదరాబాద్ లో పాశ్చాత్య సంస్కృతిని తీసుకొచ్చిన చరిత్ర బీఆర్ ఎస్ నేతలదని విమర్శించారు. జన్వాడ ఫాం హౌ జ్ కేసులో డ్రగ్స్ ఇచ్చిన కేసులో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి లిందని అనుమానాలు వ్యక్తం చేశారు. అన్నారు. ఫాంహౌజ్ లలో క్యాసినో, పేకాట, కోళ్ల పందేలు ఆడి స్తూ తెలంగాణ సమాజాన్ని జూదం వైపు మళ్లిస్తున్నారని అన్నారు. కేటార్ అండతోనే ఇలాంటి పనులు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ లో జరిగే అన్ని రకాల జూదాలకు కేటిఆరే నాయకుడు. బీఆర్ ఎష్ నేతలు ఏదో అవినీతిలో భాగస్వాములే అన్నారు. అందరిపైనా విచారణ జరిపి తెలంగాణ యువతను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

# అమెరికా చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)
భాగస్వామ్యాన్ని నిర్మించడానికి ఎదురుచూస్తున్నాను. మన దేశాలు, మన ప్రజల ప్రయోజనం కోసం మెరుగైన భవిష్యత్తు కోసం కలిసి పనిచేస్తూనే ఉంటాయి' అని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం తెల్లవారు జామున అమెరికాకు చేరుకున్నారు. ఫ్రాన్స్‌లో తన రెండు రోజుల పర్యటనను ముగించిన తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి. వారు ప్రతినిధి స్థాయి ఫార్మాట్లలో ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహిస్తారు. గురువారం వాషింగ్టన్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగే సమావేశానికి ముందు మోడీ అదనపు సుంకాల కోతలకు సిద్ధమవుతున్నారు. ఇది భారతదేశానికి అమెరికన్ ఎగుమతులను పెంచవచ్చు. అధ్యక్షుడు ట్రంప్, డోజ్ అధిపతి ఎలాన్ మస్క్‌తో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా మోదీకి భారత సంతతి వారు ఘనంగా స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన అతిథి గృహంలో బస చేస్తున్నారు. 1651 పెన్సిల్వేనియా అవెన్యూలోని బ్లెయిర్ హౌస్ ఆయనకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ భవనం శ్వేత సౌధానికి ఎదురుగా ఉండటం దీని విశేషం. అమెరికాలో పర్యటించే అత్యంత ప్రత్యేకమైన అతిథులకు ఇక్కడ బస ఏర్పాటు చేస్తారు. గతంలో చాలా మంది దేశాధ్యక్షులు, రాజకుటుంబ సభ్యులకు దీనిని విడిదిగా వాడారు. దౌత్యపరంగా ప్రాధాన్యమున్న భవనంగా దీనిని భావిస్తారు. ఇది కేవలం విలాసవంతమైన గెస్ట్‌హౌస్ మాత్రమే కాదు. అమెరికా ఆతిథ్యానికి చిహ్నంగా నిలిచింది. దాదాపు 70 వేల చదరపుటడుగుల్లో నాలుగు భవనాలు అనుసంధానమై ఉండటం దీని ప్రత్యేకత. ఇక్కడ మొత్తం 119 గదులు ఉన్నాయి. వీటిలో 14 బెడ్రూమ్‌లు, 35 బాత్ రూమ్‌లు, మూడు డైనింగ్ గదులున్నాయి. అత్యాధునిక బ్యూటీ సెలూన్ కూడా దీనిలో ఉంది. ఇక్కడి వచ్చిన అతిథులకు ఫైవ్‌స్టార్ ఆతిథ్యం ఇస్తారు. అమెరికా చరిత్రను తెలిపే పురాతన వస్తువులు, ఆర్ట్‌తో దీనిని అలంకరించారు. 1824లో ఈ భవనాలను నిర్మించారు. ప్రెస్టోన్ ఫ్రాన్సిస్ బ్లెయిర్ 1837లో కొనుగోలు చేశారు. ఆయన పేరును దీనికి పెట్టారు. రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత శ్వేతసౌధానికి అతిథుల తాకిడి గణనీయంగా పెరిగింది. చాలా దేశాధినేతలు, సైన్యాధినేతలు అక్కడే బస చేసేవారు. ఆ తర్వాత 1942లో అమెరికా ప్రభుత్వం ఈ హౌస్‌ను అద్దెకు తీసుకొంది. ఆ ఏడాది చివరి నాటికి 1.56లక్షల డాలర్లకు కొనుగోలు చేసింది. అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆ దేశ డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బర్డ్‌తో భేటీ అయ్యారు. వీరిద్దరూ పలు అంశాలపై చర్చించారు. డీఎన్‌ఐగా ఆమె నేడు పదవీ బాధ్యతలు చేపట్టడం విశేషం.

# సాంకేతికరంగంలో సత్తాచాటాలి

(మొదటి పేజీ తరువాయి)
ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్‌తో తమ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తుచేశారు. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేసిందని తెలిపారు. ఇది యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని ఉద్ఘాటించారు. ఈ భాగస్వామ్యంతో తెలంగాణ, మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టడంతో పాటు గవర్నెన్స్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించనుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ పెట్టుబడి తమ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడంతోపాటు మెంటార్షిప్,




ఏఐ టూల్స్, గ్లోబల్ నెట్‌వర్క్ యాక్సెస్‌ను చేస్తుందని అన్నారు. తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కేంద్రం ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుందన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీమ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణల పట్ల మీ నిబద్ధత మా తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## పదో తరగతి పరీక్షల్లో కీలకమార్పు

**హైదరాబాద్,నేటిదిశ:** తెలంగాణ రాష్ట్రంలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి వార్షిక పరీక్షల్లో కీలక మార్పు తీసుకురానున్నారు. పబ్లిక్ పరీక్షల్లో ఓఎంఆర్ పత్రంలో వివరాలను నింపడం నుంచి తదితర అంశాలను కొత్తగా చేర్చనున్నారు. దీనిపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షల్లోనే నమూనా ఓఎంఆర్ పత్రాలను అందించాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రీ ఫైనల్ పరీక్షలు మార్చి 6 నుంచి మార్చి 15వ తేదీ వరకు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షల్లో టెన్త్ విద్యార్థులందరికీ ఓఎంఆర్ పత్రాలను అందించనున్నారు. విద్యార్థులకు అందించే ఈ ఓఎమ్ఆర్ పత్రాల్లో ప్రతి విద్యార్థి తనకు ఇచ్చిన ఆన్సర్ బుక్‌లెట్ సంఖ్యను రాయాల్సి ఉంటుంది. అలాగే దానిపై సంతకం కూడా చేయాలి. విద్యార్థికి సంబంధించిన ఇతర వివరాలు కూడా అందులో ముందుగానే ముద్రించి ఉంటాయి. వాటిని విద్యార్థులు సరిచూసుకోవాలి. వివరాల్లో తప్పులున్నా.. ఆ ఓఎంఆర్ తనది కాకపోయినా.. విద్యార్థులు వెంటనే ఇన్విజిలేటర్‌కు చెప్పాల్సి ఉంటుంది. అలాగే వారిచ్చే ఇతర నామినల్ రోల్ పత్రంలో సరైన వివరాలను రాయాల్సి ఉంటుంది. ఇక ఈ పరీక్షలు ముగిసిన తర్వాత మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల్లో ప్రతిరోజూ ఓఎంఆర్ పత్రాలను విద్యార్థులకు అందిస్తారు. నేరుగా పబ్లిక్ పరీక్షల్లో ఓఎంఆర్ పత్రాలను ఇవ్వడం వల్ల విద్యార్థులు అయోమయానికి గురయ్యే అవకాశం ఉంది. అందువల్ల కొందరు విద్యార్థులు తప్పులు చేసే అవకాశం ఉంది. మరికొందరికి సమయం వృథా అయ్యే ఛాన్స్ ఉంది. దీన్ని నివారించేందుకు ప్రీ ఫైనల్ పరీక్షల్లో నమూనా ఓఎంఆర్ పత్రాలను ఇవ్వాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. దీనివల్ల విద్యార్థులకు కొంత సాధన అవుతుందని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నరసింహారెడ్డి పేర్కొన్నారు. అలాగే గత ఏడాది వరకు 4 పేజీల మెయిన్ బుక్‌లెట్ తొలుత జారీ చేసి.. అది సరిపోకపోతే అదనపు షీట్లను ఇచ్చేవారు. దీంతో అదనపు షీట్ల సంఖ్యను కూడా ఓఎంఆర్ పత్రంపై రాసేవారు. అయితే ఈసారి మాత్రం ఇంటర్మీడియట్ తరహాలో 24 పేజీల బుక్‌లెట్‌ను పదో తరగతి విద్యార్థులకు కూడా ఇస్తున్నారు. దీనివల్ల బుక్‌లెట్‌పై అదనపు పత్రాల సంఖ్య రాయవల్సిన అవసరం ఉండదు. ఇలాంటి మార్పులన్నింటి దృష్ట్యా ప్రీ ఫైనల్ పరీక్షల్లో నమూనా ఓఎంఆర్ పత్రాలను అందించాలని విద్యాశాఖ భావిస్తుంది.

## 19న బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

**హైదరాబాద్,నేటిదిశ:** ఈ నెల 19న భారత రాష్ట్ర సమితి విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరుగనున్నది. తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశాశం జరుగనుంది. త్వరలోనే పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుక జరుగనున్నది. ఈ క్రమంలో నే విస్తృత స్థాయి కార్యవర్గాన్ని సమావేశ పరచాలని కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు భేటీ నిర్వాహణకు సంబంధించి పార్టీ కార్యవర్గ నిర్వహణ అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, పార్టీ నిర్మాణం, నిర్మాణాత్మక అంశాలపై చర్చించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ వైఫల్యాలలపై చర్చించడంతో పాటు వాటిని ఎండగట్టేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించి.. ప్రజలను చైతన్యం చేసేందుకు అనుసరించాల్సిన విధానాలపై శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. కేసీఆర్ అధ్యక్షతన పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ, ఎంపీలు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పోరేషన్ ఛైర్మన్లు, జిల్లా పరిషత్ ఛైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు.. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు హాజరవుతారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలమీద ప్రధానంగా చర్చ జరగనుంది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు అనుగుణంగా పార్టీ శ్రేణులు చేపట్టవలసిన కార్యాచరణపై సమగ్ర చర్చ జరగనుంది. ప్రభుత్వం ఇచ్చిన హామీలను సాధించుకుంటూ, తమ హక్కులను తాము కాపాడుకునే దిశగా రాష్ట్ర ప్రజలను చైతన్యం చేసేందుకు పార్టీ నాయకత్వం అనుసరించాల్సిన వ్యూహాలు విధానాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. సమగ్ర చర్చ జరిపి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే కీలక సమావేశం కాబట్టి ఆహ్వానితులందరూ రావాలని కేటీఆర్ స్పష్టం చేశారు.

## పార్లమెంట్ ముందుకు కొత్త ఐటి చట్టం

**న్యూఢిల్లీ,నేటిదిశ:** ప్రస్తుతం అమలులో ఉన్న దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురానుంది. దీనిలో భాగంగా ఆదాయపు పన్ను (ఐటీ) నూతన బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చింది. విపక్షాల నిరసనల మధ్యే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో ప్రకటించిన మేరకు బిల్లును తీసుకుని వచ్చారు. అయితే విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. బిల్లుకు నిరసనగా వాకౌట్ చేయడం గమనార్హం. అనంతరం కాసేపటికే లోక్‌సభ మార్చి 10కి వాయిదా పడింది. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి, ఎన్నో సవరణలు జరిగాయి. దీంతో సంక్లిష్టంగా తయారైంది. పన్ను చెల్లింపుదార్లకు వ్యయాలూ పెరిగాయి. దీంతో ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఆ మేరకు ఇప్పుడు బిల్లును రూపొందించారు. ఈ చట్టాన్ని సమీక్షించడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఒక అంతర్గత కమిటీని ఏర్పాటు చేసింది. చట్ట సమీక్షకు 22 ప్రత్యేక సబ్ కమిటీలనూ ఏర్పాటు చేశారు. మొత్తం మీద కొత్త చట్టం సమీక్ష నిమిత్తం 6500 సలహాలను ఆదాయ పన్ను విభాగం అందుకుంది. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, కొత్త బిల్లు తీసుకొచ్చారు. మొన్నటి బడ్జెట్‌లో కూడా ఆదాయపు పన్న విషయంలో సరళీకరణ చేపట్టామని అన్నారు. అందుకు అనుగుణంగా కొట్ట ఐటి చట్టానికి ఇటీవలే కేబినేట్ ఆమోదించింది. దానికి చట్టబద్దత కల్పించేందుకు పార్లమెంటు ముందుకు తీసుకుని వచ్చారు.

## హైదరాబాద్‌లో గూగుల్ ఎఐ సెంటర్ ఏర్పాటు

**హైదరాబాద్,నేటిదిశ:** గూగుల్ ఎఐ సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు సిఎం రేవంత్ సమక్షంలో ప్రభుత్వంతో గూగుల్ ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకుంది. టి హబ్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సిఎం రేవంత్, ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాఉబ, సెక్రటరీ జయేశ్ రంజన్, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు. కృత్రిమ మేధతో పాటు అంకుర పరిశ్రమలకు గూగుల్ తోడ్పాటును అందించనుంది. వ్యవసాయం, విద్య,రవాణారంగం, డిజిటల్ రంగంలో గూగుల్ సహకారం అందిస్తుందని ఆ సంస్థ ప్రతినధులు ప్రకటించారు.

## బిసి రిజర్వేషన్లపై చేతులు దులుపుకుంటే కుదరదు

**జనగామ,నేటిదిశ:** మోసాలు చేయడంలో ఆరితేరిన గుణం కాంగ్రెస్ పార్టీదని, మాటలు చెప్పి మోసం చేయడం ఆ పార్టీకి అలవాటేనని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. అదో దాఖాబాజ్ పార్టీ అని అన్నారు. జనగామ జిల్లా పర్యటనలో బీసీ బిల్లుపై కవిత స్పందించారు. బీసీ బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపి చేతులు దులుపుకుంటే కుదరదన్నారు. అసెంబ్లీలో ఒక్క బిల్లు కాకుండా.. మూడు వేర్వేరు బిల్లులు పెట్టాలని డిమాండ్ చేశారు. విద్యలో 46 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఒక బిల్లు తేవాలని.. ఉద్యోగాల్లో 46 శాతం రిజర్వేషన్లకు మరొక బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. 42 శాతం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని.. ఈ మేరకు బీసీలకు రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు తేవాలన్నారు. బిల్లు పెట్టిన వెంటనే నోటిఫికేషన్ జారీ చేస్తేను ఎన్నికల్లో రిజర్వేషన్లు సాధ్యమవుతాయన్నారు.

# మంత్రి పేరు చెబితే తప్పుకునోడికి తప్పుకున్నంత

- పర్మిషన్లు అవసరం లేదు.
- 10 టిప్పర్లతో పట్టపగలే మట్టి తరలింపు
- మున్సిపాలిటీ రోడ్ల కోసమంటూ ప్రైవేట్ వెంచర్లకు మట్టి తరలింపు
- రెవిన్యూ, పోలీస్ అధికారుల అండతో రెచ్చిపోతున్న మట్టి మాఫియా
- మట్టి టిప్పర్లు మనవాళ్లవే అంటూ హుకూం జారీ చేస్తున్న అధికార పార్టీ నేత ఎవరు..?





**సూర్యాపేట జిల్లా / హుజూర్ నగర్, నేటిదిశ:** నియోజక వర్గం మట్టి మాఫియాకు అడ్డాగా మారింది. ఎక్కడ మట్టి గుట్టలు కనిపిస్తే అక్కడ గద్దల్లా వాలి నిబంధనలకు విరుద్ధంగా యదేచ్చగా మట్టి తవ్వి తరలిస్తున్నారులి నియోజకవర్గం లోని కొంత మంది ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు మట్టి మాఫియా అవతారం ఎత్తి వ్యాపారం చేస్తూ లక్షల రూపాయలు గడిస్తున్నారు. మట్టి తరలింపు వెనుక అధికార పార్టీ నాయకుల సపోర్ట్ ఉండటంతో మట్టి దందా జోరుగా సాగుతోంది పగలు, రాత్రి తేడా లేకుండా తవ్వకాలు చేపడుతున్నా సంబంధిత అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయినియోజకవర్గ పరిధిలోని మేళ్లచెర్వు రెవెన్యూ ఎర్రగట్టు గ్రామంలో గత కొన్ని నెలలుగా ప్రభుత్వ, పట్టా భూముల్లో పెద్ద ఎత్తున మట్టి తవ్వకాలు జరుపుతూ పదుల సంఖ్యలో టిప్పర్లలో మట్టిని పట్టపగలే ఖాళీ స్థలాలు, లేఅవుట్లు కు తరలిస్తూ ఒక్కొక్క టిప్పర్ కి మూడు నుండి ఐదు వేల వరకు వసూలు చేస్తున్నారు భారీగా మట్టి వ్యాపారం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీనిపై అధికారులకు సమాచారం ఉన్నా ఆ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని పైసా పెట్టుబడి లేకుండా ప్రకృతి వనరులను కాజేస్తూ ప్రతి నెలా లక్షల రూపాయలు కొల్లగొడుతున్న మట్టి దళారుల నుంచి క్రమం తప్పకుండా కమీషన్లు అందుతుండటంతో మట్టి దందాపై ఎవరు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని నియోజకవర్గం మొత్తం కోడై కూస్తోందిజేసీబిలతో మట్టికొండలను తవ్వి 10 టిప్పర్లతో మట్టి తరలిస్తూ ప్రకృతి సంపదను అక్రమంగా దోచుకుంటు మంత్రి పేరు బదనాం చేస్తున్నా మట్టి మాఫియాపై చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు



## ఎకరం పంటను కూడ ఎండనివ్వం

- ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్,నేటిదిశ:** సిర్గా పూర్ మండలంలోని నల్లవాగు ప్రాజెక్ట్ లోని నీటి నిల్వను గురువారం నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇంతకు ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు తై బందు చేసిన ప్రకారం ఆరుతడి పంటలకు నీరు అందిస్తున్నాము అన్నారు. ఎక్కడ కూడా ఒక్క ఎకరం జొన్న పంట ఎండకుండా రైతుల చేతికి పంట వచ్చే వరకు నీటిని అందివ్వాలని, రైతులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి కాబట్టి ఒకే దఫాలో 2 లక్షల రుణమాఫీ చేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారులు, రైతులు,మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో నాయిబ్రాహ్మణులకు కంటి అద్దాలు

**నారాయణఖేడ్,నేటిదిశ:** ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సహకారంతో,లయన్స్ క్లబ్ సౌజన్యంతో గురువారం నాయి బ్రాహ్మణులకు డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నారాయణఖేడ్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నాయిబ్రాహ్మణులకు ఇంతకుముందు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని, అర్హులైన వారికి ఎమ్మెల్యే తన సొంత డబ్బులతో కంటి అద్దాలు తయారు చేయించి అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ చైర్మన్ వెంకట్రావు, బాధ్యులు మన్మధ కిషోర్,చంద్రశేఖర్,హమీద్,మల్లేశం,కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్,నాయిబ్రాహ్మణ సంఘం బాధ్యులు సాయిలు,రాములు, గణపతి,లక్ష్మయ్య, బాలరాజ్,పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇటుక బట్టీల వ్యాపారం

- ఏమీ పట్టని అధికారులు






**సదాశివపేట, నేటిదిశ:** సదాశివ పేట మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటుక బట్టీలు ఇష్టారీతి గావెలుస్తున్నాయి నిబంధనల ప్రకారం పలు శాఖల అనుమ తుల మేరకే వీటిని నిర్వహించాల్సి ఉంటుంది. కానీ నిబంధనలు గాలికి వదిలేసి, ఇటుక బట్టీలు నిర్వహిస్తూ కోట్లు గడిస్తున్నారు. సదాశివపేట మండలంలోని పలు అసైన్డ్ భూముల్లో చట్టం ప్రకారం వ్యవసాయం చేసుకొని బ్రతకడానికి ఇచ్చిన భూములు కానీ ఇటుక బట్టీలు నిర్వహించడానికి ఎలాంటి అనుమతి ఉండదు. అయితే నిర్వాహకులు మాత్రం ఉన్న పలువురు అమాయకపు రైతుల దగ్గర నుండి భూములు లీజుకు తీసుకొనిజాతీయ రహదారి పక్కనే ఇటుక బట్టీలుప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇటుక బట్టీలు నిర్వహించాలంటే ముందుగా గ్రామ పంచాయతీ, భూగర్భ గనులు, కాలుష్య నియంత్రణ విద్యుత్ రెవెన్యూ అధికారుల వద్ద నుండి అనుమతులు పొందాలి. ప్రజల నివాస ప్రాంతానికి 1 కిలో మీటరు దూరంలో ఏర్పాటు చేయాలి. పంట పొలాలకు కనీసం వంద మీటర్ల దూరంలో ఉండాలి. ప్రధాన రహదారికి 200 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలి. ఇటుకను కట్టెలు, వరి పొట్టు మాత్రమే కాల్చాలి. ఇటుకను కాల్చిన తరువాత వచ్చే బూడిదను నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలి. కానీ ఇవేమి పాటించడం లేదు. అనుమతులు లేకుండా చెరువుల నుండి మట్టి సేకరణ. ఇటుక బట్టీకి మట్టి కావాలంటే రెవెన్యూ అధికారుల నుండి పర్మిషన్ తీసుకోవాలి. కానీ ఇటువంటి పర్మిషన్ లేకుండా ప్రభుత్వ చెరువులో ఉన్న మెత్తటి మట్టిని దర్జాగా సేకరించి పెద్ద పెద్ద గుట్టలుగా నిల్వ చేసుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధితఅధికారులుఅనుమతుల్లేని ఇటుక బట్టీలు నిర్వహణపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం

- డాక్టర్ సంతోష్ కుమార్ వెల్లడి



**సదాశివపేట, నేటిదిశ:** సదాశివ పేట మండలం పరిధిలోని ఎంక్కేపల్లి గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో పశువులకు చికిత్సలు డాక్టర్ సంతోష్ కుమార్ వైద్య చికిత్సలు నిర్వహిఒచినారు సాధారణ చికిత్సలో గర్భకోశ చికిత్సలో కృత్రిమ గర్భధారణ లేగ దూడలకు నట్టల నివారణ మందులు సాధారణ చికిత్సలు చేసినారు పాడి రైతులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లింగ నిర్ధారణ వీర్యము( యద సూదులు ) ఈ సూదులు ఎదకు వచ్చినప్పుడు మీ పశువులకు వేసుకున్నట్లయితే మేలు రకమైన ఆడదూడలు మాత్రమే 90% పుడతాయని దీని ద్వారా రైతుకు పాల దిగుబడి పెరుగుతుందని పశుసంపద కూడా పెరుగుతుందని ఆర్థికంగా పాడి రైతు ఎదుగుదలకు వారి కుటుంబంలో ఉన్నటువంటి పిల్లలు ఆరోగ్య పరిస్థితిలో మెరుగుపడతాయని ప్రతి రైతు 2 3 పశువులు పెంచుకోవాలని రాబోయే కాలంలో పాలకు చాలా డిమాండ్ ఉంటుందని సూచించారు నేటి దూడలే రేపటి పాడి పశువులు అవుతాయని ప్రజలు నాణ్యమైన పాలు కోరుకుఒటున్నారని దీని ద్వారా కల్తీ పాలను అరికట్టవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సుప్రవైజర్ సిహెచ్ అర్జునయ్య మరియు సిబ్బంది మౌనిక ఎల్ ఎస్ ఏ గోపాల మిత్రులు టి కృష్ణ ఎం, రమేష్ రైతులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే దంపతులు



**నారాయణఖేడ్,నేటిదిశ:** నారాయణఖేడ్ పట్టణానికి చెందిన కోటగిరి సతీష్ కుమార్తె వివాహం గురువారం ఖేడ్ లోని మా ఫంక్షన్ హాల్ లో జరుగగా అట్టి వివాహానికి నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తన సతీమణి అనుపమరెడ్డితో కలిసి పాల్గొని వదూవరులను ఆశీర్వదిఒచారు. వారితోపాటు మాణిక్ ప్రభు,మల్ శెట్టి యాదఎ ా,కృష్ణమూర్తి, ప్రభురాజ్ తదితరులు పాల్గొన్నారు.

## డీడీఎస్ సంస్థపై మహిళా సంఘాల తిరుగుబాటు

- బ్యాంక్ డిపాజిట్లు,భూముల అమ్మకాల్లో అక్రమాలు
- న్యాయం చేయాలని కార్యాలయం ముందు బైటాయింపు

**జహీరాబాద్,నేటిదిశ:** డీడీఎస్ స్వచ్ఛంద సంస్థపై పూర్వపు మహిళా సంఘాలు తిరుగుబావుట ఎగరవేశాయి. గత కొన్ని నెలలుగా డీడీఎస్ సంస్థపై ఆరోపణలు చేస్తున్న కొన్ని మహిళా సంఘాలు సభ్యులు,మాజీ ప్రతినిధులు గురువారం జహీరాబాద్ మండలంలోని పస్తాపూర్ ప్రధాన రోడ్డుపై తిరుగుబాటు ర్యాలీ నిర్వహించి డీడీఎస్ కార్యాలయం ముందు న్యాయం చేయాలని కోరుతూ బైటాయించారు. ప్రధాన రోడ్డుపై భారీ నిరసన ర్యాలీ నిర్వహించి డీడీఎస్ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. డీడీఎస్ సంస్థ ప్రతినిధులు విక్రయించిన 74 ఎకరాల భూమిని తిరిగి మహిళా సంఘాల సభ్యులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. దుర్వినియోగం చేసిన బ్యాంకు డిపాజిట్ డబ్బులను సంబంధిత మహిళా సంఘాలకు చెల్లించాలని కోరారు. డీడీఎస్ మాజీ డైరెక్టర్ గోపాల్ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకు తెలియకుండా భూములను విక్రయించడం అనైతికమన్నారు. మహిళా సంఘాల సభ్యులు పైసా పైసా కూడా బెట్టి బ్యాంకులో డిపాజిట్ చేసుకోగా దుర్వినియోగం చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. న్యాయం జరిగే వరకు డీడీఎస్ సంస్థపై పోరాటం కొనసాగుతుందని ఆయన హెచ్చరించారు.



## రోడ్లు ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే రాస్తారోకో



**నారాయణఖేడ్,నేటిదిశ:** కల్హేర్ మండలం మాసాన్ పల్లి జాతీయ రహదారిపై కల్హేర్,మాసాన్ పల్లి,పో మ్య నాయక్ తండా,మార్డి, ఇంద్రానగర్,రాపర్తి గ్రామాలకు చెందిన ప్రజలు తమ గ్రామాలకు సంబంధించిన రోడ్లను ఏర్పాటు చేయాలని గురువారం నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావుల కృషి వల్ల ఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి అనేక నిధులు తీసుకొచ్చాను అన్నారు. అదేవిధంగా ఈ గ్రామాలకు సంబంధించిన రోడ్ల కోసం జీవో కూడా తీసుకువచ్చి ప్రారంభించే లోపం ఎన్నికల కోడ్ అమలులోకి రావడం వల్ల పనులు నిలిచిపోయాయి అన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలుపొంది ఉంటే ఈపాటికి ఈ గ్రామాలకు సంబంధించిన రోడ్ల పనులు పూర్తి అయ్యేవని తెలిపారు. రోడ్లు సక్రమంగా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. ఇప్పటికైనా పై గ్రామాలకు వెంటనే రోడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్,మాజీ అధ్యక్షులు నారాయణరావు, మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ,మాజీ ఆత్మ చైర్మన్ దిలీప్ కుమార్,మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుర్గారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ అంజిరెడ్డి, మాజీ సర్పంచులు బాలయ్య,గోపాల్ రెడ్డి, గణపతి,రాములు నాయక్,యాకూబ్, దేవయ్య,మాజీ ఎంపీటీసీ మొగులయ్య,pacs చైర్మన్ గంగారెడ్డి,మాజీ ఉప సర్పంచులు సాయిలు,ప్రభు, నాయకులు నారాయణ,లక్ష్మణ్ నాయక్,విట్టల్ రెడ్డి, చంద్రప్ప స్వామి, వెంకటేశం,పండరి, విట్టల్,చంద్రశేఖర్ రెడ్డి, ప్రశాంత్ సాగర్, భూమేష్,బాలరాజు తదితరులు ఉన్నారు.

## 10 ఏళ్లలో అభివృద్ధి గుర్తుకు రాలేదా

**నారాయణఖేడ్,నేటిదిశ:** అధికారంలో ఉన్న 10 ఏళ్ళు గుర్తుకురాని నారాయణఖేడ్ అభివృద్ధి ఇప్పుడెలా గుర్తుకు వస్తుందని కాంగ్రెస్ నాయకులు ఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డిని ప్రశ్నించారు. గురువారం నాడు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..గతంలో బంద్రాన్ పల్లి, అనంతసాగర్,సత్యగామ,చందాపూర్,జుకల్ గ్రామాల నుండి ఖేడ్ కు రావడానికి,వెళ్ళడానికిఅసలు రోడ్డు సౌకర్యం లేకుండేనని మాజీ శాసనసభ్యులు స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి కృషితో రోడ్డును ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న 10 ఏళ్లలో ఆయా గ్రామాలకు కనీసం మరమ్మత్తులు కూడ చేపట్టలేదు కానీ నేడు కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పట్లోళ్ల కిష్టారెడ్డి సహకారంతో గ్రామానికి రోడ్డు మరియు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగితే నేడు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఖేడ్ అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుంటే చూసి ఓర్వలేక పోతున్నారు అన్నారు. మీరు ఎన్ని కుట్రలు,కుతంత్రాలు పన్నిన ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో మిమ్మల్ని నమ్మరు అన్నారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అధికారాన్ని అడ్డుపెట్టుకొని పెట్టుకొని భూ కబ్జాలు,కాంట్రాక్టర్ల వద్ద కమిషన్లు,ఇళ్ల స్థలాల కోసం జర్నలిస్టుల వద్ద సైతం లక్షల రూపాయలు,మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం ఎన్నో ఏళ్ల నుండి బిఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తల వద్ద కూడ పదవులు ఇవ్వడానికి లంచాలు తీసుకున్న చరిత్ర మీది అన్నారు. బిఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ వాళ్ళు అని తెలుస్తే చాలు కళ్యాణలక్ష్మి, శాధిముఖారక్ మరియు సిఎంఆర్ చెక్కులను ఆపేవారని ప్రస్తుత ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి మాత్రం పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికి పథకాలు అందజేస్తున్నారు అన్నారు. అనంతసాగర్ గ్రామంలో సిసి రోడ్డు వేయకుండానే 5 లక్షల రూపాయలను గత మాజీ సర్పంచ్ మరియు బిఆర్ఎస్ నాయకులు కలిసి దోచుకున్నారని ముందు వారితో ఆ రోడ్డును వేయించు నిజాయితీని నిరూపించుకోండి అన్నారు. ఇకనైనా ఎమ్మెల్యే, ఎంపిల మీద విమర్శలు చేయడం మానేసి ఖేడ్ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్ చౌహాన్, సంగన్న,పండరి రెడ్డి,మాణిక్యం,నాగభూషన్ రెడ్డి,శివ రెడ్డి,అశోక్ రెడ్డి,వినయ్ మాజీ సర్పంచ్,అంజిరెడ్డి, సంగమేశ్వర్ పాటిల్,శంకర్ మేస్త్రి,మరియు బంద్రంపల్లి, అనంతసాగర్, సత్యగామ, చందాపూర్,జూకల్ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో కేజ్రీవాల్ ఉచిత హామీల చిట్టా అబ్బో..

- అంతకు మించి అన్నట్లు బిజెపి హామీల చిట్టా
- అధికారంకోసం ఎంతకైనా తెగిస్తారని గుర్తించాలి
- ఖజానాను దివాళా తీసేలా సిఎంల పాలన

**న్యూఢిల్లీ,నేటిదిశ:** ఢిల్లీ సిఎంగా ఉన్న సమయంలో కేజ్రీవాల్ఉచిత పథకాల పేరుతో పంపదేరం సాగించారు. అందుకే తనకు తిరుగులేదని నిరూపించారు. పంజాబ్‌లో కూడా ఇదే ఎత్తుగడతో అధికారం దక్కించు కున్నారు. తనకు తిరుగులేదనుకున్న కేజ్రీవాల్ తన ఇంటిని అద్దాలమేడగా తీర్చి దిద్దుకున్నారు. తనకు తిరుగు లేదని, బటన్ నొక్కడం వల్ల ప్రజలంతా తనకే ఓటేస్తారని ఎపిలో జగన్ కూడా నమ్మారు. అందుకే విశాఖ రుషికొండలో అత్యాధునిక సౌధాలు నిర్మించుకున్నారు. మళ్లీ తానే సిఎంను అవుతానని, విశాఖ నుంచి పాలిస్తానని ప్రకటించుకున్నారు. ప్రజలు ఓడించారు... లేకుంటే ఎపి మరింత దోపిడీకి గుయ్యేది. తెలంగాణలో కూడా ఇలాగే కెసిఆర్ ఓడిపోయి ఫామ్‌హౌజ్‌కే పరిమితం అయ్యారు.

## ఎంఆర్ఎఫ్ ఏ పీ ఎల్ కార్మికులను తక్షణమే పర్మనెంట్ చేయాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్
- కార్మికులకు మద్దతు పలికిన సిఐటియు




**సదాశివపేట,నేటిదిశ:** సదాశివపేట పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ఎంఆర్ఎఫ్ అంకినపల్లి పరిశ్రమ లో గత నాలుగు సంవత్సరాల నుంచి పనిచేస్తున్న కార్మికులను పర్మనెంట్ చేయాలని గురువారం ఉదయం నుండి పరిశ్రమ లో పరిశ్రమల గేటు ముందు ఆందోళన నిర్వహించడం జరిగింది కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్స్ ను సమస్యను పరిష్కరించాలని తక్షణమే కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈరోజు పరిశ్రమ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్న కార్మికులకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వి.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ (ఏ పీ ఎల్) పరిశ్రమలో గత నాలుగు సంవత్సరాల నుంచి పనిచేస్తున్న కార్మికులను తక్షణమే పెర్మనెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు కార్మికులను తీసుకునేటప్పుడు 3 సంవత్సరాల తర్వాత పర్మనెంట్ చేస్తానని యజమాన్యం చెప్పి కార్మికులను తీసుకుంటుంది . నెలకు పదివేల రూపాయలు ఇచ్చి కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటుందన్నారు . ఈ కార్మికులు ఇప్పటికీ పని చేయపట్టి నాలుగు సంవత్సరాలు అయిన ఇంతవరకు పర్మినెంట్ చేయకపోవడం దుర్మార్గమన్నారు. దాదాపు 350 మంది ఈ విధంగా శ్రమదోపికి గురవుతున్న పరిస్థితి ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో ఉంది అన్నారు ఈ కార్మికుల యొక్క వయసు 25 సంవత్సరాల లోపు ఉన్నారు యజమాన్యం వీరితో తీవ్రమైన పని చేయించుకుంటుంది అన్నారు వీరికి కనీసం కనీస వేతనం కూడా అమలు చేయకుండా తక్కువ జీతాలు ఇచ్చి పని చేయించుకుంటున్న ఎంఆర్ఎఫ్ యాజమాన్యంపై లేబర్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పరిశ్రమలో ఎవరైనా కార్మికులు ఏదైనా సమస్య అడిగితే వెంటనే వారిని డ్యూటీ నుంచి తీసివేయడం యజమానురానికి అలవాటైపోయింది అన్నారు కార్మికుల యొక్క శ్రమతోనే యజమానియం విపరీతంగా లాభాలు అర్జిస్తుంది అన్నారు కార్మికుల సమస్యలు అడుగుతే మరుసటి రోజే గేటు దగ్గర ఆపేస్తున్నారు అన్నారు ఈ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు సరైన సౌకర్యాలు చట్టపరమైన హక్కులు లేవు అన్నారు తక్షణమే ఎంఆర్ఎఫ్ యజమాన్యం గత నాలుగు సంవత్సరాల నుంచి పని చేస్తున్న కార్మికులను పర్మనెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈరోజు ఆందోళనలో పాల్గొన్న కార్మికులు రేపు ఎవరిని కూడా డ్యూటీ ఆపకూడదని అన్నారు యధావిధిగా డ్యూటీకి వచ్చేటట్లు యజమాన్యం ప్రయత్నం చేయాలని ఆయన కోరారు యజమాన్యం కార్మికుల పట్ల కక్ష సాధింపు చర్యలను ఆపాలని ఆయన అన్నారు కార్మికులు చేస్తున్న పోరాటానికి సిఐటి సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని రాబోయే కాలంలో వారి సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఎల్లవేళలా ముందంజలో ఉంటుందని ఆయన అన్నారు.

# ఉచిత పథకాలపై కనువిప్పు కలిగేనా ?

ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరిక, ప్రజలకు ముఖ్యంగా రాజకీయ నాయకులకు కనువిప్పు కావాలి. ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలతో ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయి. లక్షల కోట్లు అప్పులు చేసి, వడ్డీలు కట్టలేక, జీతాలు చెల్లించలేక, కనీసం ఓ రోడ్డు కూడా సక్రమంగా వేయలేక చతికిల పడుతున్నాయి. దీనికితోడు ప్రభుత్వాలు కూడా దుబారా తగ్గించుకోవాలి. ఈ విషయంలో జాతీయస్థాయి చర్చ సాగాలి. ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తున్నారు. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించింది. ఇది పాటిస్తారా లేదా అన్నది చూడాలి. అయితే ఇలా ఎంతకాలం ఇస్తారన్నది ప్రజలు కూడా ఆలోచన చేయాలి. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ , ఉచితంగా బస్సు ప్రయాణం.. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక రకాలుగా ప్రజలు తమను తాము రాజకీయ నాయకులకు ఓట్లుగా అమ్ముకో బడుతున్నారు. ఇది ప్రజలకు మంచిది కాదు. రాజకీయ నాయకులు ఉచిత పథకాలను నిలదీయగలగాలి. రాజ్యాంగ పరంగా ఇలాంటి వాటిపైనా ఆంక్షలు ఉండాలి. ఎన్నికల సంఘం కూడా దీనిపై దృష్టి సారించాలి. సుప్రీం తీర్పు నేపథ్యంలో ఉచిత పథకాల పందేరాన్ని ఆపాలి. సంక్షేమం పేరుతో ప్రజలను చేష్టలుడిగేలా చేయడం సరికాదు. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవాలి. ప్రజలకు స్వీట్ల మాదిరి ఉచితాలను పంచిపెడుతూ పోతే ఆధునిక భారత దేశం అంధకార యుగంలోకి జారిపోతుందని గతంలో ఓమారు ప్రధాని మోడీ సెలవిచ్చారు. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్‌ప్రెస్ వేలు, విమానాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించలేం అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2022 జూలై 16న యూపీలో బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ వేను ప్రారంభిస్తూ హెచ్చరించారు. ఆనాడు దీనిని అనేకులు విమర్శించారు. మోడీకి సంక్షేమం పట్ల శ్రద్ధ లేదన్నారు. అయితే మోడీ ఇలా చెప్పినప్పుడు




పాటించివుంటే బాగుండేది. కానీ ఆ తర్వాత ఏడాదే మధ్యప్రదేశ్‌లో లాడ్లీ బెహనా పథకం క్రింద మహిళలకు నెలకు రూ.1250 చొప్పున చెల్లిస్తామని, క్రమంగా దాన్ని రూ. 3వేల వరకు పెంచుతామని బీజేపీ ప్రకటించింది. మొన్న మహారాష్ట్రలో కూడా ఇదేవిధంగా ఇలాంటి పథకాన్నే ప్రకటించారు. మధ్యప్రదేశ్‌లోనే కాదు, ఆ తర్వాత ప్రతి రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఉచితాల మీద ఉచితాలను ప్రకటిస్తూ ఎన్నికల్లో ప్రయోజనం పొందింది. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కనీవినీ ఎరుగని స్థాయిలో ఉచితాల హామీలను ప్రకటించింది. దీన్నిబట్టి చూస్తే మోడీయేనా ఉచితాలను వ్యతిరేకించింది అని ఆశ్చర్యం కలుగక మానదు. ఉచిత పథకాలు వద్దనుకున్నప్పుడు అందుకు కార్యాచరణ చేయాలి. ప్రజలను ఉచిత ఊబిలో పడకుండా చేయాలి. అభివృద్ధితో వారిని ముందుకు తీసుకుని వెళ్లాలి. ఉచిత పథకాల సంస్కృతి కారణంగా దేశ, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఖజానాపై విపరీతంగా భారం పడుతుందని ఆర్థికవేత్తలు హెచ్చిరి స్తున్నారు. ఇది తెలిసినా ఏ రాజకీయ పార్టీ కూడా ఉచితాలను ప్రకటించేందుకు వెనుకాడడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 43 ఏళ్ల క్రితం ప్రారంభం అయిన కిలో రెండు రూపాయాల బియ్యం పథకాన్ని ఇప్పుడు కిలో రూపాయికే ఇవ్వడం వెనక సామాజిక ఉద్ధరణ, పేదరిక నిర్మూలనకన్నా ఓట్ల బేరమే దాగివుంది. కిలో బియ్యం పథకం పెద్ద మాఫియాగా మారినా విజినరీ చంద్రబాబు చర్యలు తీసుకోవడం లేదు. ఉచితాలను సమర్థంగా అమలు చేస్తే అధికారంలోకి తప్పకుండా రాగలం అన్న నమ్మకంతో ఆమ్ ఆద్మీ పార్టీ రాజకీయ మొదలు పెట్టింది. మంచినీరు, విద్యుత్, ఆరోగ్యం, విద్య, మహిళలకు బస్సు ప్రయాణం, వృద్ధులకు తీర్థ యాత్ర.. ఇలా ప్రతి రంగంలోనూ ఉచితాలను ప్రవేశపెట్టి అమలు చేయడం ద్వారా 2013 నుంచి ఇప్పటి వరకూ ఆప్‌కు ఎన్నికల్లో తిరుగులేకుండా పోయింది. అంతకు మించి బిజెపి హామీలు ఇవ్వడంతో ఇప్పుడు ఢిల్లీలో కొట్టుకు పోయింది. ఎపిలో జగన్ సర్కార్ అన్నీ ఉచితాలే ప్రకటించింది. ప్రతిరోజూ ఏదో రూపంలో బటన్ నొక్కడమే పనిగా పెట్టుకున్నారు. అయినా ప్రజా తీర్పులో కొట్టుకు పోయారు. అయనేమీ నష్టపోలేదు. ఎపిని 7 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. తెలంగాణలో కెసిఆర్ కూడా దాదాపు ఇలాగే పథకాలు ప్రకటించి తనకు తిరుగులేదని నిరూపించుకున్నారు. ఆయనా కొట్టుకు పోయారు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా ఉచిత బస్సు మొదలు అనేక పథకాలను కొనసాగి స్తోంది. ఆదాయం వడ్డీలకే సరిపోవడం లేదని రేవంత్ ప్రభుత్వం వాపోతోంది. అయినా సమీక్షించుకునే ధైర్యం చేయడం లేదు. నగదు బదిలీల వల్ల ప్రజల వినియోగ సామర్థ్యం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఎంతో కొంత తోడ్పడుతుందనే వాదన ఒకటి ఉన్నది. అయిత నిరుత్పాదక వ్యయం వల్ల జరిగే నష్టాలు అన్నీ ఇన్నీ కావు. ప్రజలకు చేతినిండా పని కల్పించలేని ప్రభుత్వాల అసమర్థత వల్ల ఆర్థిక వ్యవస్థకు ఎంత మేరకు నష్టం జరుగుతుందో, దాని వల్ల సమాజంలో జరిగే నష్టాలు ఎన్నో కూడా ఊహించవచ్చు. కొందరికి లభించే ఉచితాల కోసం జిఎస్టీ లాంటి పన్నుల రూపంలో మరికొందరు చెల్లించాల్సి వస్తుంది. వేలకోట్లు బ్యాంకులకు అప్పులు బాకీపడిన, విదేశాలకు పరారైన, కోట్ల రూపాయలు పన్నులు ఎగ్గొట్టిన, రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చిన సంపన్నులు మాత్రం ఈ ఉచితాలను భరించడం లేదన్నది మాత్రం వాస్తవం. ఉచిత పథకాలతో ప్రజల్లో కష్టపడే తత్వం పోతోందని, వారు పనులకు దూరంగా ఉంటున్నారని, రాజకీయ పార్టీల ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే పద్ధతి మంచి కాదని వ్యాఖ్యానించింది. ఉచిత పథకాలు మంచివి కావు. దురదృష్ట వశాత్తూ.. వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలే తప్ప సోమరులను కాదన్న రీతిలో వ్యాఖ్యానించింది. ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదని జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా అయినా ప్రధాని మోడీ ఉచిత పథకాలకు అడ్డుకట్ట వేసేలా ముందుకు రావాలి. ఎక్కడో ఒకచోట్ దీనికి ముగింపు పలికితే మంచిది.

# వ్యవసాయరంగం పురోగమిస్తేనే అభివృద్ధి

- వ్యవసాయోత్పత్తుల దిగబడులు తగ్గాలి
- వ్యసాయాధారిత పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలి



**న్యూఢిల్లీ,నేటిదిశ:** దేశంలో వ్యవ సాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తేనే అర్థికవ్యవస్థ బలోపేతం కావడంతో పాటు, దేశంలోని ప్రజలకు తిండిగింజలకు కొదవ లేకుండా పోతోంది. అలా చేయలేనంత కాలం ఈ దేశం ఆర్థికంగా పురోగమించదని నిపుణులు పదేపదే సూచిస్తున్నా..అందుకు అనుగుణంగా అడుగులు వేయడం లేదు. దేశ జనాభాకు అనుగుణంగా అవసరమైన పంటలను ప్రోత్సహిం చాల్సి ఉంది. పంటల దిగుబడులు పెంచి, విదేశాల నుంచి దిగుమతులను తగ్గించుకోవడం కూడా ముఖ్యం. ముఖ్యంగా వ్యవసాయ పంటల దిగుమతతును పూర్తిగా తగ్గించుకుంటేనే మేలు. వ్యవసాయ దిగుబడులను తగ్గించి, ఎగుమతులను పెంచుకోవాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలన్న సూచనలు పెడచెవిన పెడుతున్నారు. నదుల అనుసంధానం జరగడం లేదు. పూర్తి విద్యుత్ ఉత్పత్తి దిశగా పెట్టబడులు రావడం లేదు. మన దేశం అభివృద్ధి సాధించాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండాలి. మోడీఅధికారంలోకి వచ్చిన కొత్తలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి, రైతుల ఆదాయాన్ని రెండింతలు చేస్తానన్న మోడీ హామీ పదేళ్లయినా అమలు కావడం లేదు. దేశ జనాభాలో 60 శాతం మందికి పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవి స్తున్నారు. అయినా ఈ రంగాన్ని పైకి తీసుకుని రావడం, వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహిoచడం జరగడం లేదు. పప్పుల ధరలు పెరుగుతున్నా, మనదేశంలో పప్పు పంటలను ప్రోత్సహించడం లేదు. నూనె ధరలు పెరుగుతున్నా, నూనెగింజల పంటలకు ప్రోత్సాహం దక్కడం లేదు. వేగంగా దిగజారిపోతున్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవలసి వుంది. కానీ అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. పంటల పెటు ్టబడి సహాయం పెంచకుండా, కనీస మద్దతు ధర, ఉచిత బీమా అమలు చేయకుండా వ్యవసాయ సంక్షో భాన్ని బిజెపి ప్రభుత్వం మరింత తీవ్రం చేస్తున్నది. ఆహార సబ్సిడీ తగ్గించడంతో పేదలకు అందుతున్న రేషన్ సరుకుల కోటా తగ్గిపోతుంది. ఆకలి కేకలు పెరుగుతాయి. ఉపాధి పనులను వ్యవసాయానికి అనుబంధించాలన్న డిమాండ్ పట్టించుకోవడం లేదు. దేశంలో వ్యవసాయ కూలీలు దొరకడం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే సామాన్యులకు తిండిగింజలు దొరకడం లేదు. అధిక ధరలతో సామాన్యులు ఉప్పులు, పప్పులు కొనుక్కోలేక పోతున్నారు. ఈ సమస్యలను పార్లమెంటు చర్చించదు. బయటా చర్చించం లేదు. దేశంలో నిరుద్యోగ తీవ్రత చాలా ఎక్కువగా వుంది. దేశంలో పని చేయగలిగిన శ్రామికుల సంఖ్య 64 శాతానికి పెరిగిందని, కేవలం 37 శాతం మందికి మాత్రమే పనులు దొరికాయని ఓ నివేదిక తెలిపింది. యువతకు ఉపాధి కల్పించడం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్‌గా మారింది. సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ ప్రభావంతో నిరుద్యోగం మరింత తీవ్రం కానుంది. ఐటి సేవల రంగాలలో తక్కువ నైపుణ్యం ఉంటే చాలన్న రీతిలో సాగుతోంది. ఐటి కంపెనీలు కూడా ఉద్యోగులను ఉన్న పళంగా తీసేస్తున్నాయి. ఈ క్రమంలో వ్యవసాయానుబంధ రంగాలను బలోపేతం చేయడం మినహా మరో గత్యంతరం లేదు. ప్రధాని మోడీ చెబుతున్నట్లుగా 2047 నాటికి దేశం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే విద్యారంగం, వ్యవసాయరంగం కీలకమని నిపుణులు సూచిస్తున్నారు. ఆదాయం నుండి విద్య, వైద్యానికి చేసే ఖర్చులు పెరిగిపోయాయి. ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి.ఆర్థిక అంతరాలను తగ్గించడానికి సంపన్నుల మీద పన్నులు వేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదు. పేదరికం లేని సమాజం కోసం ప్రణాళికలు అమలు చేయడం లేదు. వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురి కావడంతో ఆహారభద్రత కూడా లేకుండా పోతున్నది.

# గిరిజన జాతరలో బంగారమే నైవేద్యం

- బెల్లంతో అమ్మవారికిమొక్కులు
- మేడారం జాతరలో ఇదే ప్రత్యేకత



**వరంగల్,నేటిదిశ:** మేడారం జాతరలో బెల్లాన్నే బంగారంగా పిలుస్తారు. సమ్మక్క సారలమ్మ గద్దెల నుంచి కనీసం చిటికెడు బెల్లాన్నైనా ప్రసాదంగా తెచ్చుకోవాలని భక్తులు పోటీ పడుతుంటారు. ఎక్కడైనా దేవుళ్లకు నైవేద్యంగా పండ్లు, పదార్థాలను పెడుతుంటారు. బంగారాన్ని నైవేద్యంగా స్వీకరించే ఏకైక జాతర మేడారం మాత్రమే. వీటితో పాటు సమ్మక్క సారలమ్మలకు చీర, గాజులు, పసుపు కుంకుమలు చెల్లించి చల్లగ చూడమని వేడుకుంటారు.పూర్వం గిరిజనులు మాత్రమే జరుపుకునే ఈ జాతరకు ఇప్పుడు కోట్లాదిగా భక్తులు వస్తున్నారు. అయితే, జాతరకు వెళ్లేదారిలో దప్పిక, నీరసం రాకుండా బలవర్ధకమైన బెల్లాన్ని తమ వెంట తీసుకువెళ్లేవారు. గిరిజనులు ఎంతో ఇష్టంగా తీసుకునే బెల్లాన్నే అమ్మవార్లకు కూడా నైవేద్యంగా సమర్పించేవారు. వారు భక్తి శ్రద్ధలతో సమర్పించే ఈ నైవేద్యమే ఆ వనదేవతలకు బంగారంతో సమానంగా భావిస్తారని విశ్వశిస్తారు. బెల్లానికి అడవి బిడ్డలు ఎంతో ప్రాధాన్యాన్నిస్తారు. అమ్మవార్లకు సమర్పించేది కాబట్టి దీనినే కాలక్రమేణా బంగారంగా పిలువడం మొదలైందని చెప్తారు. ఃాకతీయుల కాలం నుంచే అమ్మవార్లకు ఇక్కడ బెల్లం సమర్పించడం జరుగుతుంది. పూర్వం చాలా దూరం నుంచి భక్తులు ప్రయాణించి ఎడ్ల బండ్ల మీదకెళ్లి వచ్చి అమ్మవార్ల దగ్గరికి చేరుకునేవారట. ఇక్కడే వారం లేదా పది రోజులు ఉండేవారట. ఆకలి వేసినప్పుడు త్వరగా శక్తిని అందించే బెల్లం పానకంతో తయారు చేసే ఆహారాన్ని తీసుకునేవారట. అందుకే అది అప్పటినుంచి చాలా విలువైనదిగా భావించి.. సమ్మక్క-సారలక్కకు సమర్పించడం ప్రారంభమైందని స్థానికులు చెబుతారు.రెండేళ్లకోమారు జాతర జరిగితే..ఏడాదికోమారు మినీ జాతర సాగుతుంది. అతిపెద్ద ఆదివాసీ జాతర మేడారం సమ్మక్క సారలమ్మ మినీ జాతర మళ్లీ మొదలైంది. వన దేవతల దర్శనం కోసం రాష్ట్రవ్యాప్తంగా భక్తులు మినీ మేడారం జాతరకు బయలుదేరి వెళ్తున్నారు. చల్లని తల్లులకు బంగారాన్ని గుట్టలుగా పోగుచేసి మొక్కులు తీర్చుకుంటున్నారు. పూర్వం గిరిజనులు మాత్రమే జరుపుకునే ఈ పండుగకు ఇప్పుడు ఎన్నో రాష్ట్రాల నుంచి భక్తులు వస్తున్నారు. వచ్చిన వారంతా అమ్మవార్లకు బంగారాన్ని సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.

# డంపు యార్డ్ పూర్తిగా రద్దు చేయాలి

- సభలలో సిపిఎం నేత కే రాజయ్య
- పోరాటానికి సిఐటియు మద్దతు










**సంగారెడ్డి, నేటిదిశ:** గుమ్మడిదల, నల్లవల్లిల లో జరిగిన సభలో సిపిఎం నేత కే రాజయ్య పాల్గొని మద్దతుగా మాట్లాడారు, ఆయన మాట్లాడుతూ పది రోజుల నుంచి 13 గ్రామాలలో ఆందోళన జరుగుతున్న పోరాటం అభినందనీయమని ఆయన అన్నారు, అలాగే ప్రజలు ఉద్యమిస్తుంటే జిల్లా కలెక్టర్ ఎందుకు రావడం లేదని, ఆయన ప్రశ్నించారు ,వెంటనే కలెక్టర్ ప్రజలతో మాట్లాడాలని ,గ్రామ సభలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు, అలాగే మొత్తం ఈ ప్రాంతంలో ఉన్న పోలీస్ చెక్పోస్టులన్నీ టి ని ఎత్తివేయాలని ఆయన ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యుతంగానే, శాంతియుతంగానే ఆందోళన కొనసాగిస్తారని ఇప్పటివరకు అలాగే చేశారని, భవిష్యత్తులో కూడా అలాగే చేస్తారని ఆయన అన్నారు, అందుకే వెంటనే చెక్ పోస్టులను ఎత్తివేయాలని అన్నారు, అడవిలో పశువులు మేస్తే , కట్టెలు తెచ్చుకున్న కేసులు పెట్టె ఫారెస్ట్ అధికారులు ఏకంగా డంపింగ్ యార్డ్ కోసం రోడ్డు వేస్తుంటే ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఫారెస్ట్ చట్టాన్ని తుంగలో తోక్కిన డిఎఫ్ఓపై కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, అలాగే పిసిబి అధికారులు అవినీతిమయమయ్యారని సూట్ కేసులకు అలవాటు పడ్డారని, వాళ్ళు ఏ ఒక్క గ్రామాన్ని కూడా ఎందుకు సందర్శించలేదని ఆయన అన్నారు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వాళ్ళు డంప్ యార్డ్ కు అనుకూలంగా రిపోర్ట్ ఇస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు, ఈ ప్రాంతంలో డంప్యాయాడ్ వస్తే కాలుష్యం అవుతుందని వాయు కాలుష్యం మరియు భూగర్భ జలాలు, చెరువులు తాగునీరు మొత్తం కాలుష్యం అవుతాయని రాబోయే తరాలు వికలాంగులకు పుడతారని ఆయన అన్నారు,ప్రజా ప్రభుత్వంలో ప్రజా పోరాటాలు కనిపించడం లేదా అని అన్నారు. ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య అన్నారు., కనీసం ఒక్క జిల్లా అధికారి కూడా ఎందుకు పర్యటన చేయట్లేదని, ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రజలు బాధలతో రోడ్ల మీదకు వచ్చి నిరసన చేస్తుంటే కంటికి కనిపించడం లేద అని ఆయన సూటిగా ప్రశ్నించారు, అనేక గ్రామ ప్రజలు ఆందోళన చెందుతుంటే గ్రామాలలో సభలు ఎందుకు నిర్వహించలేదని, ప్రజలకు వాస్తవాలు ఎందుకు చెప్పడం లేదని అన్నారు, గ్రామ సభలు పెట్టకుండా, ప్రజలకు వాస్తవాలు చెప్పకుండా డంపు యార్డ్ ఆగ మేఘాల మీద పోలీసుల ద్వారా బందోబస్తు పెట్టి నిర్మిస్తున్నరంటే ఏదో దాగి ఉందని అర్థం కాదా? ఏమి తాగక పోతే ఏమి సమస్య లేకపోతే ఇంత పోలీసు నిర్బంధం ఎందుకని ఆయన ప్రశ్నించారు. గ్రామాలలో ఎందుకు గ్రామ సభలు పెట్టి ప్రజలను చైతన్యం చేయలేదని, ఉన్న విషయాలు ఎందుకు వివరించలేదని ఆయన ప్రశ్నించారు. ఈ పోరా టానికి సీఐటియు నాయకులు మాట్లాడుతూ మద్దతు తెలి పారు.ఈ కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు నాయకులు శ్రీధర్, హుస్సేన్, రవి, నర్సింహగౌడ్, నర్సాపూర్ ఏరియా సిపిఎం కార్యదర్శి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

N E E T I D I S H A . C O M

Printed,published,Edited&Owned by Pabbathi Santhosh kumar,Printed At Falcon Printing Press,AAKRUTHI PUBLICATIONS#12201,Shop No 2,Khan Street,Zaheerabad Town,Sangareddy Dist: Pin:502220,State:Telangana,Published at AAKRUTHI PUBLICATIONS#Office Address Mig-640,Flat No:304,RK Trades Building,Kphb Hyd-500072.T.S.Editor:Pabbathi Santhosh Kumar,RNI NO. TEL TEL/2023/12235,Cell:8985599909, Email:neetidishatelugudaily@gmail.com